www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 18 మార్చి 2024

పలు గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం,

అద్దంకివారి లంక, పల్లపులంక, కేదార్లంక, నారాయణ లంక, వీధివారిలంక, గ్రామాల్లో ఆదివారం మండపేట రూరల్ సిఐ శ్రీధర్, అంగర ఎస్ఐ అందే పరదేశి ఆధ్వర్యం లో పోలీస్ కవాతు నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్డుల్లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులతో కలిసి కవాతు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అద్దంకి వారి లంకలో పోలీస్ కవాతు

పది పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభంకానున్న పరీక్షలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాయనున్న 21,113 మంది విద్యార్థులు

నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతిప పరీక్షలకు అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. కమలకుమారి పేర్కొన్నారు. జిల్లాలోని 112 కేంద్రాల్లో ప్రతి చోటా ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారి ఉంటారు. వీరికి అదనంగా 14 మంది డిపార్ట్మెంటల్ అధికారులు నిర్మించారు. పరీక్షలు పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21,113 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు 21,113 మంది పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వీరంతా అమలాపురం, రామచంద్రపురం డివిజన్లలో కేటాయించిన 112 కేంద్రాల్లో పది పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. మూడు రకాలుగా కేంద్రాలు జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఎ, బి, సి వీటిలో ఎక్కడా ఎ కేటగిరీ సెంటర్లు లేవు. బి కేటగిరీలో 61, సీ లో 51 ఉన్నాయి. సి సెంటర్ల వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశాం. అన్నింటి వద్దా 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నాం. కేంద్రాలకు సమీపం లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం .ప్రతి సి కేటగిరి సెంటర్ వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఉంటుంది. అయిదు సంచార తనిఖీ బందాలు జిల్లావ్యాప్తంగా పర్యవేక్షణ చేస్తాయి. ఎవరి వద్దా చరవాణి ఉండకూడదు.. పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నుంచి విద్యార్థుల వరకు ఎవరి వద్దా చరవాణి ఉండకూడదు. ఎవరైనా తెస్తే కఠిన చర్యలు ఉంటాయి. ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు ఇచ్చాం. ఏదైనా సందేహాలుంటే కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ దష్టికి తీసుకువెళ్లాలి. ఎక్కడా సొంత నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం లేదు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చాం.కేంద్రాల వద్ద మౌలిక వసతులు అన్ని కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పిస్తాం. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్తు సౌకర్యం, వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. ఏ రోజు పరీక్ష పేపర్ ను ఆ రోజు పోలీసుస్టేషన్ నుంచి కేంద్రాలకు తరలిస్తాం.

మండపేట ప్రభుత్వ పాఠశాల్లో పదవ తరగతి పరీక్షకు హాల్ టిక్కెట్ నెంబర్లు అంటిస్తున్న సిబ్బంది

మండపేట సోమవారం నుంచి ఈ నెల 30 తారీకు వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యా శాఖాధికారి నాయుడు రామచంద్రరావు తెలిపారు. ఆదివారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఈ ఏడాది మండపేట మండలానికి సంబంధించి మొత్తం 1800 మంది పరీక్షలకు హాజరవుతుండగా వీరిలో బాలురు 939 బాలికలు 861 మంది ఉన్నారన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 1101, ప్రైవేటు పాఠశాల నుంచి 789 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం 1543 తెలుగు మీడియం 257 మంది ఉన్నారన్నారు. మండపేట పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భాష్యం, బాలిక ఉన్నత పాఠశాల, సెంటెన్స్, మండలంలో తాపేశ్వరంలోని శ్రీ చైతన్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వారపూడి, ఏడిద గ్రామాలలో ఉన్న బాలిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వం పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేసిందన్నారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12. 45 పడుకో పరీక్ష జరుగుతుంది అన్నారు. విద్యార్థులు హాల్ టిక్కెట్‌ను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి తీసుకురాకూడదన్నారు. **అంబాజీపేట** పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళిక పద్ధతి పాటిస్తూ చదివితే విజయం తథ్యమని మండల విద్యా శాఖ అధికారులు ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు ఎంఇఒ-2 మోకా ప్రకాష్ పేర్కొన్నారు. అంబాజీపేట మండల పరిధిలో ప్రభుత్వ యాజమాన్య విద్యార్థులు 431 మందికాగా 210 మంది బాలురు, 221 మంది బాలికలు, మరియు ప్రయివేటు యాజమాన్య విద్యార్థులు 91 మంది కాగా బాలురు 44 మంది, బాలికలు 47 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. మండల పరిధిలో అంబాజీపేట, తొండవరం, పుల్లేటికుర్రు హైస్కూల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు చూపిస్తే ఆర్‌టిసి బస్సుల్లో పరీక్ష కేంద్రాలకు ఉచితంగా ప్రయాణించ వచ్చున్నారు. పరీక్ష కేంద్రానికి ముందుగా హాజరుకావాలన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాం

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతంను మెరుగు పర్చడానికి ప్రణాళికలను సిద్ధం చేసి విద్యా ర్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాం. పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభనుబట్టి వారిని విభజించి దిగువ శ్రేణిలో ఉన్నవారికి అదనపు సమయం కేటాయించి వారి ఉత్తీర్ణతకు ప్రత్యేకంగా పాఠ్యాంశాల బోధన చేశాం. ఈ ప్రయత్నాలు ఫలించి జిల్లా పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ స్థానంలో నిలవాలని కోరుకుంటూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుదాం.

-ఎం. కమలకుమారి, డిఇఒ

'వేసవి వినోదం, వికాసం' పై సన్నాహకం

ప్రజాశక్తి-అమలాపురం

జన విజ్ఞాన వేదిక యుటిఎఫ్, ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం అమలాపురం యుటిఎఫ్ హోం నందు విద్యార్థులకు వేసవి వినోదం వికాసం సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి సెలవుల్లో వినోదం, వికాసం, విజ్ఞానం కలిగించే దానికి సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని పిల్లల్లో మనం మనోవికాసం శాస్త్రీయ దక్పథం, తార్కిక తత్వం పెంపొందించడానికి ఈ వేసవి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. రాబోయే వేసవి సెలవుల్లో కార్యక్రమం నిర్వహణకు ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం రిసోర్స్ పర్సన్స్, వాలంటీర్లు వివిధ విభాగాల్లో అనుభవజ్ఞులైన ఉద్యోగ ఉపాధ్యాయులను వీరి సేవలు వినియోగించుకోవాలని సమావేశం కోరింది. యుటిఎఫ్ నుంచి జిల్లా కార్యదర్శి పి.మురుగేశ్వరరావు, చంద్రకళ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కాజా మొహిద్దీన్, ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ హమీద్ దున్నిష, నాగ వరలక్ష్మి, అబ్బులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో చర్చిస్తున్న వివిధ ప్రజాసంఘాల నాయకులు

సమాజాభివృద్ధికి శాస్త్రీయ దృక్పథం అవసరం

ప్రజాశకి-అమలాపురం

శాస్త్రీయ దక్పథం విద్యార్థులకు, బోధించే ఉపాధ్యాయులకు ఎంత ముఖ్యమో సమాజా భివృద్ధికి కూడా అంతే అవసరం అని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శివర్గ సమావేశం లో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. గ్రామ స్థాయిలో కూడా ఆయా మండల శాఖలు శాస్త్రీయ దృక్పథ ప్రచారానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సుబ్రహ్మణ్యం అధ్యక్ష తన జరిగిన సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డా.సి.స్టాలిన్ మాట్లాడారు. అనాధిగా గురజాడ మహాకవి, వేమన, కందుకూరి వీరేశలింగం, అంబేద్కర్ రచనల్లో శాస్త్రీయ దక్పథం చెప్పబడిందని చెప్పారు. దానిని జన విజ్ఞాన వేదిక ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి.సత్య నారాయణ మాట్లాడుతూ మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా దశ దిన ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతాయన్నారు. 22వ.తేదీ వర్చ్యువల్ సెమినార్ 'జల సంరక్షణ - ప్రాముఖ్యత - మన బాధ్యత' అను అంశంపై పర్యావరణ శాస్త్రవేత్త కె.మృత్యుంజయ రావు మాట్లాడతారని చెప్పారు. మొదట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఖాజా మొహిద్దీన్ గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తు కార్యక్రమాలు వివరించారు. వేసవి వినోదం కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమా వేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జనిపల్లి సత్య నారాయణ, కోలా.వెంకటేశ్వరరావు, జిల్లా అకడ మిక్, చెకుముకి కన్వీనర్ ఎన్.అబ్బులు, కార్య దర్శులు పివివి.ప్రసాద్, జి.ఈశ్వరరావు, ఉపాధ్యాయిని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం

ఎన్నికలు పూర్తయ్యే వరకూ 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక స్పందన కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నంతకాలం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు ఈ యొక్క విషయాన్ని గమనించాలన్నారు. డివిజన్, మండల, గ్రామ, సచివాలయ స్థాయిలలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే స్పందన కార్యక్రమాలను కూడా ఎన్నికల దృష్ట్యా నిర్వహించడం లేదన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ డెవలప్మెంట్ ట్రయినర్ శారద అన్నారు. ఆదివారం ర్యాలి అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మ్యాజిక్ హౌస్‌లోని అను ఉచిత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు మహిళా దినోత్సవం సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు కాశిన అన్నపూర్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. వివిధ అంశాల్లోని జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం శిక్షణ పొందిన శిక్షకులు ఆధ్వర్యంలో మాస్టర్ ట్రయినర్ శారదను ఘనంగా సత్కరించారు. కార్య క్రమం లో అన్నపూర్ణ, తేజశ్రీ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఎన్ని కోర్సులున్నా చివరికి ఈ కోర్సులు తప్పడం లేదురా..!!

అక్రమంగా మట్టి తరలింపుపై ధర్నా

ప్రజాశక్తి-మామిడికుదురు

మానేపల్లి నుంచి అక్రమ మట్టి తరలింపు టిప్పర్లు ను కరకట్ట పై ఆదివారం పెదపట్నం వాసులు అడ్డుకుని ధర్నా నిర్వహించారు. రాత్రి, పగలు బేదం లేకుండా టిప్పర్లు తో అక్రమ రవాణా సాగుతుండటం తో గ్రామం లో రహదారులు, వంతెనలు పాడైపోతున్నాయని నిరసన తెలిపారు. అక్రమ తవ్వకాల వల్ల నదీ తీరాన్ని ఆనుకుని ఉన్న మధ్య లంక లో సారవంత మైన భూములు కోతకు గురి కావడమె కాకుండా నదీ తీరాన్ని ఆనుకుని ఉన్న నివాసగహాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో గుబ్బల పండు, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ కొమ్ముల నందుబాబు, కోదేటి శంకరం తదితరులు పాల్గొన్నారు.

పెదపట్నం లో టిప్పర్లు అడ్డగించి ధర్నా చేస్తున్న స్థానికులు

శెట్టి బలిజలకు వైసిపిలోనే ప్రాధాన్యత

ప్రజాశక్తి-మామిడికుదురు

శెట్టి బలిజలకు వైసిపి అధిక ప్రాధాన్యత కల్పించిందని పి.గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు. మామిడికుదురు బిసి కమ్యూనిటీ హాలు నందు ఆదివారం కాండ్రగులశ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శెట్టిబలిజలకు ఒక రాజ్యసభ, 2 ఎంఎల్‌సిలు, మూడు ఎంఎల్ఎలు, 2 ఎంపి సీటతో పాటు నాలుగు కార్పొరేషన్ కేటాయించి సి ఎం జగన్ ప్రాధన్యత కల్పించారన్నారు. శెట్టి బలిజలు వైసిపికి అండగా నిలవాలని కోరారు. సమావేశంలో పితాని నరసింహారావు, నైనాలరామ కష్ణ, యాండ్ర వీర బాబు, జోగి రామకష్ణ, గుబ్బల నాగరాజు, కొప్పి సెట్టి హేమసుందర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పి.గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు

ప్రజాగళం సభకు తరలిన నాయకులు

చిలకలూరిపేట మండలంలోని బొప్పూడిలో ప్రజాగళం బహిరంగ సభకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు .

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం ప్రజాగళం బహిరంగ సభకు అమలాపురం జనసేన పార్టీ నాయకులు డియంఆర్.శేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అమలాపురం పట్టణంలో కార్లతో ర్యాలీ నిర్వహించి సభకు బయలుదేరారు. కార్యక్రమంలో కంచిపల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, సలాది వెంకట రమణ, లింగోలు పండు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** చిలకలూరిపేట మండలంలో బొప్పూడిలో "ప్రజాగళం" ఉమ్మడి భారీ బహిరంగ సభకు మండపేట నియోజవర్గం నుండి టిడిపి-జనసేన-బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. ఈ యాత్రను ఎంఎల్ఏ వేగుళ్ల జోగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, చుంద్రు శ్రీ వర ప్రకాష్, కర్రి తాతారావు, గుండు తాతరాజు, బొజ్జా వెంకటేశ్వరరావు, తదితలు పాల్గొన్నారు.

అమలాపురం నుంచి వెళుతున్న జనసేన పార్టీ శ్రేణులు

వికలాంగుల సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశకి-మండపేట

విజయవాడలో ఈనెల 19న నిర్వహించనున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు షేక్ నబి కోరారు.

ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళి జయరాజు మాట్లాడుతూ వికలాంగులు, వద్ధులకు, వితంతువులకు నెలకు రూ.6వేలు పింఛన్ పెంపుదల అత్యోదయ రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్, ఉచితంగా ఇళ్ల నిర్మాణాలు, పిహెచ్‌సి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర అంశాలన్నింటిని చర్చించేందుకు మంద కష్ణ మాదిగ పిలుపుమేరకు డిమాండ్ల సాధనకై ప్రతి ఈ సమావేశాన్ని విజయాంతం చేయాలని కోరారు.

వికలాంగుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సినీ నటి పురాణిక్‌కు సురుచి కాజా బహూకరణ

ప్రజాశక్తి మండపేట

సినీనటి, ప్రముఖ హీరోయిన్ సురభి పురాణిక్‌కు తాపేశ్వరం మడతకాజా మాత సంస్థ సురుచి ఫుడ్స్ సంస్థ బాహుబలి కాజాను సంస్థ పిఆర్ఒ వర్మ బహుకరించారు. అమలాపురంలోని ఓ ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనడా నికి జిల్లాకు విచ్చేసిన హీరోయిన్ సురభి పురాణిక్‌ను వర్మ మర్యాద పూర్వకంగా కలిసి సురుచి ఆతిథ్యాన్ని అందిం చారు. చిరంజీవి సరికొత్త చిత్రం విశ్వంభరలో చిరం జీవి చెల్లెలు పాత్రలో నటిస్తున్నట్లు సురభి తెలిపారన్నారు.

బాహుబలి కాజాతో సురభి పురాణిక్

ఆర్‌డిఒ ఆదేశాలతో ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎన్నికల నేపథ్య ంలో శనివారం నోటిఫికేషన్ జారీ కాగా రామచంద్రపురం ఆర్‌డిఒ సుదా సాగర్ అన్ని గ్రామాల్లోనూ మెయిన్ రోడ్ లోనూ ఉన్న ఫ్లెక్సీలు తొలగిం చాలని ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు. అయితే కె.గంగవరం మండల ంలోని కోటిపల్లి రేవులో ఫ్లెక్సీలు అధిక సంఖ్యలో ఉండటంతో ఆదివారం కోటిపల్లి రేవు మీదుగా అమలాపురం వెళ్లిన ఆర్‌డిఒ వాటిని గమనించి వెంటనే తొలగించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పోలీసులు సహకారంతో రేవులో గల ఫ్లెక్సీలను వెంటనే తొలగించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు తప్ప మిగిలిన విగ్రహాలకు ముసుగులువేయాలని అన్ని ప్రాంతాల్లో గల ఫ్లెక్సీలు తొలగించాలని ఈ సందర్భంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ సూచించారు.

కోటిపల్లి రేవులో ఫ్లెక్సీలు తొలగిస్తున్న సిబ్బంది

ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యం

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. ఆదివారం స్థానిక ఏడిద రోడ్డులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎఐసిసి సభ్యుడు కామన ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25 ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ప్రగల్భాలు ఏమైపోయాయని ప్రశ్నించారు. దళితులకు, గిరిజన తెగలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 57 బిసి కార్పొరేషన్ లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైఎస్.జగన్ ఆ కార్పొరేషన్ ద్వారా నిధులు ఎంతెంత విడుదల చేశారో చెప్పాలన్నారు. 2018లో బిజెపి నుంచి విడిపోయిన చంద్రబాబు నేడు ఏ ముఖం పెట్టుకుని మోడీ కాళ్ల మీద పడ్డారని ప్రశ్నించారు. బిజెపి నుంచి విడిపోయిన తర్వాత ధర్మదీక్ష పోరాటాలు పెట్టి 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని గ్రామ గ్రామాన ధర్మదీక్ష పోరాటాన్ని రగిలించింది మీరు కాదా అని ప్రశ్నిం చారు. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం కోసమే పొత్తు నుంచి విడిపోతున్నానని చెప్పిన మీరు ఏ ప్రయోజనం కోసం మోడీ సభకు వెళ్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి ఆంధ్రప్రదేశ్ కు తీరనిద్రోహం చేసిన చంద్రబాబును కూడా రాష్ట్ర ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మాచవరపు శివన్నారాయణ, పిసిసి ఉపాధ్యక్షుడు కొత్తూరు శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తోట విజయానికి కృషి

ప్రజాశక్తి-మండపేట

మండపేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా తోట త్రిమూర్తులను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నేపథ్యంలో అర్తమూరు వైసిపి నాయకులు గొలుగూరి విజయభాస్కర్ రెడ్డి, సందీప్ రెడ్డి, చిర్ల జయరామ్ రెడ్డి తదితరులు తోట త్రిమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు తామంతా కషి చేస్తామన్నారు.


తోటకు స్వీట్స్ తినిపిస్తున్న అర్తమూరు నాయకులు

రొయ్యల చెరువుల తవ్వకాల అడ్డగింత

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కొత్తకోట గ్రామంలో రొయ్యల చెరువులు తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. రొయ్యల చెరువుల వల్ల ఇప్పటికే పలు గ్రామాల్లో మంచినీరు కలుషితం అయిందని అదేవిధంగా పంటచేలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని తవ్వకాలు జరపడానికి వీలు లేదంటూ ప్రొక్లెయినర్లను అడ్డుకున్నారు. దీనితో వివాదం ఏర్పడడంతో గ్రామ విఆర్‌ఒకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామ విఆర్‌ఒ, రెవెన్యూ సిబ్బంది తవ్వకాలు నిలిపివేశారు. ఈ విషయమై స్థానిక ఆర్‌డిఒకు ఫిర్యాదు చేయనున్నట్లు పాతకోట గ్రామ వార్డు సభ్యులు పెద్దింశెట్టి చంటి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామస్తులు వార్డు సభ్యులు రెవెన్యూ సిబ్బంది తవ్వకాలు నిలిపివేయడంతో రొయ్యలచెరువులు అక్రమ తవ్వకాలు నిలిచిపోయాయి.

ప్రొక్లెయినర్‌ను అడ్డుకున్న కొత్తపేట గ్రామస్తులు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

గౌతమి గోదావరి ఐలాండ్ గ్రామమైన శేరి లంకలో ఆదివారం ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పెద్దలు లనుకలిసి మాట్లాడారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో వైసిపి అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాసరాజు మండల అధ్యక్షులు పంపన నాగమణి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు పెట్టా శ్రీనివాసరావు, గారు,సర్పంచ్ కొండేపూడి భద్రరావు , ఎంపిటిసి సభ్యుడు కొండేపూడి భవాని, గిడ్డి బాలకృష్ణ, కొండేపూడి చంటి బాబు తదితరులు పాల్గొన్నారు.


ఐలాండ్ గ్రామంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

నేరాలు ఘోరాలు

ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన కారు

-ఒకరి మృతి, నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక జాతీయ రహదారిపై ఆదివారం మోటార్ సైకిళ్లను వెనక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు మృతిచెందగా నలుగురు గాయాల పాలయ్యారు. ఈ మేరకు ప్రతిపాదు ఎస్ఐ ఎం పవన్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని ఉత్తర కంచికి చెందిన తాడి గంగాధర్(29) సోదరుడు తాడి రాజేష్, గుడాల సురేష్ ప్రతిపాదు వచ్చే నేపథ్యంలో హైవేపై మోటార్ సైకిళ్లపై వస్తున్నారు. వీరి వెనక గొల్లప్రోలు మండలం వెల్లురికి చెందిన సోదరులు మలికి సత్యనారాయణ, మలికి ఉమాశంకర్‌లు మరో బైక్‌పై వస్తున్నారు. విశాఖపట్నం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి రెండు మోటార్ బైక్ లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని హైవే అంబులెన్స్‌లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందించే క్రమంలో పరిస్థితి విషమించి తాడి గంగాధర్ మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం యండగండిలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు చేశామని ఎస్ఐ జానీ భాషా తెలిపారు. మద్యం విక్రయిస్తున్నారని సమాచారంతో యండగండి గ్రామ శివారు పోలాల వద్ద యండగండికి చెందిన కడలి శ్రీనివాస యానంక చెందిన వివిధ కంపెనీలకు చెందిన 14 మద్యం బాటిల్స్‌ను విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - కడియం

పేకాడుతున్న ఐదుగురిని పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. కడియం సిఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ బి.కృష్ణస్వామి, సిబ్బందితో కడియం గ్రామ శివారు సంగీత నర్సరీ మొక్కల్లో పేకాడుతుండగా అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3,140 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కోడ్ కూసింది.. ఫ్లెక్సీ ఊడింది..

గోపాలపురంలో విగ్రహానికి ముసుగు తొడిగిన సిబ్బంది

ప్రజాశక్తి - యంత్రాంగం

పెరవలి సార్వత్రిక ఎన్నికల గంట మోగడంతో అధికార యంత్రాంగం రాజకీయ పార్టీలు సంబరానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే గత నెల రోజుల నుంచి అధికార యంత్రాంగం ఎన్నికల సంబంధించిన ఏర్పాటులో నిమగ్నమయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఎన్నికల తేదీ ఖరారు చేయడంతో మరింత అప్రమత్తమయ్యారు. నియోజక వర్గ పరిధిలో సార్వత్రికంగా లోటు పాట్ల వైపు ప్రత్యేక దృష్టి పెట్టారు. మరోపక్క తుది ఓటర్లు జాబితాపై కసరత్తు కొనసాగుతోంది. నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారు. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు బ్యానర్లు పోస్టర్లు 24 గంటల్లోపు స్వయంగా తొలగించాలని అధికారులు ఆదేశించారు. దీంతో కొందరు వాటిని స్వచ్ఛంగా తొలగించి జాగ్రత్త చేసుకున్నారు. మున్సిపాలిటీ మండల స్థాయి, గ్రామస్థాయిలో కోడ్ ఉల్లంఘనకు అవకాశం లేకుండా పంచాయతీ కార్యదర్శి వివోఓ, స్థానిక మహిళా పోలీసులతో ఆయా ప్రాంతాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగింపు రాజకీయ, జాతి నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు.

చాగల్లు ఎన్నికల గంట మోగడంతో అధికార యంత్రాంగం రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు 24 గంటల్లోపు స్వచ్ఛందంగా తొలగించాలని అధికారులు ఆదేశించారు. దీంతో కొందరు వాటిని స్వచ్ఛంగా తొలగించి జాగ్రత్త చేసుకున్నారు. మున్సిపాలిటీ మండల స్థాయి గ్రామస్థాయిలో కోడ్ ఉల్లంఘనకు అవకాశం లేకుండా పంచాయతీ కార్యదర్శి వివోఓ స్థానిక మహిళా పోలీసులతో ఆయా ప్రాంతాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగింపు రాజకీయ జాతి నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఇప్పటికే మండల స్థాయిలో సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దళాలతో కవాతు నిర్వహించారు. రాజకీయ పార్టీలు ఉభయకు పదులు పెడుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో నిత్యం ప్రజలలో ఉండేలా ప్రణాళికలు రూపొం దిస్తున్నారు.

గోపాలపురం రెవెన్యూ, పంచాయతీ, సిబ్బంది రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. ఎన్నికల కోడ్ మేరకు 24 గంటలు లోపే అధికార ప్రదేశాలు, బస్టాండ్లలో విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ బస్సులు, రోడ్లు, వంతెనలు, ప్రభుత్వ కార్యాలయాలు, మండల పరిధిలో ఉన్న అన్ని రకాల రాజకీయ ఫ్లెక్సీలు, బ్యానర్లు, తొలగింపు చర్యలు చేపట్టారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో ఎన్నికల కోడ్ అమలు జరుగుతోంది. సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ బలగాలతో ఆదివారం మండలంలోని చివటం, పాలంగి, కె.సావరం, ఉండ్రాజవరం గ్రామాల్లో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి.అప్పలరాజు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, స్వయంగా, తమ ఓటు హక్కు ఉపయోగించుకోవాలని, ఎన్నికల వేళ ఎటువంటి అసాంఘిక చర్యలు, అవాంఛిత సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించ డానికి పోలీసు వ్యవస్థ సిద్ధంగా ఉందన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాక తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ముందస్తుగా కవాతు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్ల తొలగింపు

ప్రజాశక్తి - కాకినాడ, సామర్లకోట

అర్బన్ నియోజకవర్గ పరిధిలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది. డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాస్ పర్యవేక్షణలో సిబ్బంది డివిజన్ల వారీగా గోడలపై ఉన్న పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగిస్తున్నారు. ఈ ప్రక్రియను నగర పరిధిలో మూడు ప్రత్యేక బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ సంబంధించిన బృందాలు జోక్యం చేసుకుని ప్రవర్తన నియమావళికి అనుగుణంగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నాయి. ఈ సందర్భంగా డిసిపి హరిదాస్ మాట్లాడుతూ కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో చాలావరకు ప్రచార పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌ను తొలగించామని, జాతీయ నాయకుల విగ్రహాలు మినహా రాజకీయ పార్టీల నాయకులకు సంబంధించిన విగ్రహాలకు ముసుగు వేస్తున్నామన్నారు. నగర పరిధిలో సుమారు 40 నుంచి 50 వరకు విగ్రహాలు ఉంటాయన్నారు. రాజకీయ పార్టీలు కూడా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయడంలో సహకరించాలని కోరారు. అలాగే సామర్లకోట పట్టణంలోని పలు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. పట్టణంలో విద్యుత్, టెలిఫోన్ స్తంభాలతోపాటు, ప్రభుత్వ స్థలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె.రామారావు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున వివిధ రాజకీయ పార్టీలు ఎలక్షన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఫ్లెక్సీలను ఆయా రాజకీయ పార్టీలకు చెందిన వారే స్వచ్ఛందంగా తొలగించాలని సూచించారు.

సామర్లకోటలో ఫ్లెక్సీలను తొలగిస్తున్న సిబ్బంది

కాకినాడలో ఫ్లెక్సీలను తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది

డాక్టర్ తరపట్లకు సాహితీ పురస్కారం

నన్నయ వివి, రిజిస్ట్రార్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న తరపట్ల సత్యనారాయణ

ప్రజాశక్తి - రాజానగరం

కుసుమ ధర్మన్న జయం తోత్సవ వేడుకల్లో నన్నయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సాహితీ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని యూని వర్శిటీ విసి ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్యజి.సుధాకర్, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాధా కుసుమ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్య క్రమంలో నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టర్, ఆచార్య. పి.వరప్రసాద్ మూర్తి, మద్రాస్ విశ్వవిద్యాలయం ఆచార్యులు విస్తాలి శంకర్, ఆంధ్ర విశ్వ విద్యాలయ ఆచార్యులు.డాక్టర్ బి.వెంకటస్వామి.పాల్గొన్నారు.

స్నేహితుని జ్ఞాపకార్థం సేవలు

ప్రజాశక్తి - సామర్లకోట

మూడేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తన స్నేహితుడు జ్ఞాపకార్థం సేవా కార్య క్రమాలను నిర్వహిస్తున్నాడు ఓ స్నేహితుడు. మండలం లోని వేటురపాక గ్రామ సామర్లకోటకు చెందిన లంక శ్రీనివాసు మంచి స్నేహి తులు. గత 3 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో లంక శ్రీనివాసు మృతి చెందారు. తీవ్ర భావోద్వేగానికి గురైన శివ తన స్నేహితుని జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చెయ్యాలని నిర్ణయించుకుని గత రెండేళ్లుగా స్నేహితుని పుట్టిన రోజున వృద్ధులకి నిత్యవసర సరుకులు అందించడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం రెండు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులతోపాటు 26 కేజీల బియ్యం బస్తాను అందచేశారు. శివ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

వృద్ధురాలికి బియ్యం, నిత్యవసర సరుకులు అందిస్తున్న మిత్రులు

సుబ్బరాజు, హరీష్‌ల గెలుపు అవసరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎగా దాట్ల సుబ్బరాజు, ఎంపీగా గంటి హరీష్ మాధుర్‌లు గెలుపు అవసరమని తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ అన్నారు. ఆదివారం తాళ్లరేవులో టిడిపి గ్రామ అధ్యక్షుడు కుడిపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి టిడిపి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సుబ్బరాజు, హరీష్ మాధుర్‌లను గెలిపించాలని కోరారు. చంద్రబాబును సిఎంగా చేసుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొక్కి చక్రవర్తి, గంజా సూరిబాబు, నడింపల్లి వినోద్, మేడిశెట్టి సత్తిబాబు, కుడిపూడి దుర్గా ప్రసాద్, బందారు శ్రీను, వాకపల్లి చిరంజీవి పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా పోలేరమ్మ తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పోలేకుర్రు గ్రామ దేవత పోలేరమ్మ 18వ ఆలయ వార్షికోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆలయానికి మహిళలు సామూహిక కుంకుమ పూజలు భక్తి, శ్రద్ధలతో చేశారు. ఆలయ వార్షికోత్సవ సందర్భంగా వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ చేశారు. పోలేకుర్రు, తోటపేట, తాళ్లరేవు, పి.మల్లవరం, పత్తిగొంది, సుంకరపేట, యానం తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మురమళ్ళ భజన బృందం ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సూర్యప్రకాష్

వైసిపి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ విజయానికి కృషి చేయాలని వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. కె. గంగవరం మండలంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని మీకు మంచి జరిగితేనే పార్టీకి ఓటు వేయాలని గ్రామస్థాయిలో ఓటర్ లకు తెలియజేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని ప్రజలు గమనిస్తారని ఆయన వివరించారు. కార్యక్రమంలో.మండల పార్టీ అధ్యక్షులు పెట్లా శ్రీనివాస్, ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, మండల సచివాలయ కన్వీనర్ తోకల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు జుత్తుక శ్యాం ప్రసాద్, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు నూకాంబిక జాతరపై సమీక్ష

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్‌డిఓ ఎం.ముక్కంటి ఆధ్వర్యంలో ఈనెల 18న సాయంత్రం 4 గంటలకు జాతరపై సమీక్ష నిర్వహించనున్నారని ఆలయ ఇఒ ఎం.శివరామకృష్ణ ఆదివారం తెలిపారు. ఈ సమీక్షలో అన్ని శాఖల అధికారులు పాల్గొని సహకరించాలన్నారు. అలాగే గ్రామస్తులు, పాత్రికేయులు విచ్చేసి తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్ ఉన్నారు.

శివరామకృష్ణ, ఇఒ

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-కొత్తపేట

అవిడిలో ఈనెల 25 నిర్వహించే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు తొమ్మిది మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని యోగా గురువు రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఇంటర్నేషనల్ జడ్జి మోటూరు చైతన్య స్వామి ఆదివారంలక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద యోగా ఆశ్రమం యోగా గురువు వాడపాలెం పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యోగా శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందుతున్నారని అన్నారు. అమలాపురం కామాక్షి పీఠంలో ఫిబ్రవరి 10న జరిగిన యోగా పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి లో ఈ నెల 25న ఈ విద్యార్థులను యోగా గురువు శ్రీనివాస్ తీసుకు వెళ నున్నారని అన్నారు. విద్యార్థులను బందారు సందీప్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం శ్రీ ఘాకోళ్ళ వీరబాబు అభినందించారు.

ఎన్నికల్లో పోటీకి సిద్ధం

కాంగ్రెస్ పార్టీ నేత దేవరపల్లి

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం ఇస్తే అమలాపురం ఎంపీ అభ్యర్థిగా గాని, అసెంబ్లీ అభ్యర్థిగా గాని ఎన్నికల బరిలో దిగటానికి సిద్ధంగా ఉన్నానని నాయవాది దేవరపల్లి రాజేంద్ర బాబు ఆదివారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఐయోటేటా ని పార్టీ పెద్దలకు తెలియజేశానని తెలిపారు. రాజకీయ కుటుంబానికి చెందిన తాను లా అభ్యసించిన అనం తరం కాంగ్రెస్ పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే గెలిచే అవకాశం ఉందని దేవరపల్లి రాజేంద్ర బాబు తెలిపారు.

వైసిపి రాష్ట్ర కమిటీలో 8 మందికి పదవులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వైసిపి రాష్ట్ర కమిటీలో డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఎనిమిది మంది నేతలకు పదవులు దక్కాయి.వీరిలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా అమలాపురం పట్టణం నుంచి చెల్లుబోయిన శ్రీను వాసరావు, బండారులంక గ్రామానికి చెందిన ఆ గ్రామ ఉపసర్పంచ్ కమిశెట్టి శ్రీనివాసరావు నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీల్లో ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వీరు ఇప్పటి వరకూ పార్టీలో వివిధ పదవులు నిర్వహిస్తున్నారు. వీరు ఆదివారం రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ ను బట్నవిల్లి క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ కామిశెట్టి శ్రీనివాసరావును అభినందించి ఘనంగా సత్కరించారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషిచేస్తామని కొత్తగా పదవులు పొందిన నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బండారులంక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు హాజరయ్యారు.

భిన్నంగా 'అవును నిజమే' చిత్రం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సత్య శ్రీ క్రియేషన్ బ్యానర్ పై తెరకెక్కుతున్న అవును నిజమే సినిమా అన్ని సినిమాలకన్నా భిన్నంగా హాస్య భరితంగా ఉంటుందని చిత్ర నిర్మాత వరసాల సత్యనారాయణ తెలిపారు. చల్లపల్లి పంచాయతీ చింతల చెరువుకు చెందిన చిత్ర నిర్మాత సత్యనారాయణ ఆదివారం ఆయన స్వగృహం వద్ద చిత్ర యూనిట్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమా హైదరాబాద్, కాకినాడ, ఫ్రెంచ్ యానాం, అమలాపురం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ తీయడం జరిగిందని తెలిపారు. చిత్రంలో నూతన నటీనటులు హీరో విజయ్, హీరోయిన్ అనూష లతోపాటు జబర్దస్త్ టీం కూడా నటిస్తున్నారని తెలిపారు. చిత్రానికి దర్శకత్వం గూన అప్పారావు, కెమెరామెన్ వెంకటర్ నాయుడు, సంగీతం రాజేష్, కొరియోగ్రఫీ బండ్ల రామారావు, పాటలు పవన్ శంకర్ రచించారని తెలిపారు. మే నెలలో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని సత్యనారాయణ తెలిపారు.

మాట్లాడుతున్న నిర్మాత సత్యనారాయణ

ఘనంగా స్వర్ణ శిఖర ప్రతిష్ఠ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణ శిఖర ప్రతిష్ఠ ఆదివారం అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో క్షేత్రపాలకుడు కాశీ విశ్వేశ్వర స్వామి, గోపాలస్వామి, మహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణకలశ ప్రతిష్ఠ జరిగింది. కార్యక్రమాలు ఎంఎల్ఏ చిర్ల జగ్గి రెడ్డి సహకారంతో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ భూపతి రాజు కింకట సత్య కిషోర్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు వెంకటేశ్వరరావు శన గన సత్యనారాయణ ఉపసర్పంచ్ పోతు రాజుబాబురావు పాల్గొన్నారు.

ముమ్మిడివరం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా రామకృష్ణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా దడాల రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎం.రుషి తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో ఆదివారం జ్ఞాన ప్రకాష్ అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రుషి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ చే స్వయంగా స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఉన్నత విద్యావంతుడు,విశ్రాంత పబ్లిక్ ప్రాసిక్యూటర్ దడాల రామకృష్ణ ను నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు. రామకృష్ణ గెలుపుకు కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బళ్ల సత్యనారాయణ, పెనుమాల సుధీర్, సభిలి పద్మిరాజ్, మోకా బాలయ్య, వికరుమిల్లి చిరంజీవి, ఐవి.సత్యనారాయణ, యలమంచిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, డోర్ నెంబర్ 73-8-12/2b, రావిపాటి కొండల రావు వీధి, సత్తెమ్మ తల్లి గుడి, నారాయణపురం గారి భార్య మద్దినేని వీర రాఘవయ్య గారి భార్య మద్దినేని లోకేశ్వరి @ గుడే లోకేశ్వరి, (age 41 yrs) అను నేను ది. 14-03-2024వ తేదీ మధ్యాహ్నం 01.30 ని.లకు రామవరం, V.L.పురం నుండి రామాలయం సెంటర్ వరకు ... మార్గమధ్యలో నా బ్యాగ్ లో ఉన్న ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది. ... దస్తావేజు నెంబర్ 1297/1984, తేది.27-2-1984, SRO, రాజమండ్రి ... ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియపరచవలసినదిగా కోరుచున్నాను.

Maddineni Lokeswari @ Gude Lokeswari,
W/o.Maddineni Veera Raghavayya,
Door No.73- 8-12/2b, Ravipati Kondalara Rao Street, Sattemmatalli Gudi, Narayana puram, Rajamahendravaram Urban, East Godavari Dist. Cell: 9866605444.

యానాం వార్తలు

మునిస్వామితో మాట్లాడుతున్న వైద్యనాథన్, సత్తిబాబు, దినేష్

తాగు, సాగు నీటి సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - యానాం

రైతులకు, ప్రజలకు తాగు, సాగు నీటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామిని పుదుచ్చేరి సిఎల్పీ నేత, ఎంఎల్ఏ వైద్యనాథన్ కోరారు. ఆదివారం స్థానిక కనకాలపేటలోని దంపింగ్ యార్డ్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, మార్చురీ విభాగం, సిటీ స్కానింగ్ ఎక్స్‌రే, జనరేటరు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. అలాగే గోపాల్ నగర్‌లో ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ స్థలాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యానాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్తిబాబు, కాంతిశెట్టి రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ యానాం అధ్యక్షులు ఆడ్డాది దినేష్, పెరిమాళ్, దున్నా చక్రవర్తి, బంగారం, మున్నా, గణేష్ పాల్గొన్నారు.

36 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న మునిస్వామి

ప్రజాశక్తి - యానాం

ఏప్రియల్ 19న జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి యానాంలో 3 మోడల్ పోలింగ్ బూత్‌లతో కలిపి 36 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో స్త్రీ, పురుషులు కలిపి మొత్తం గా 39 వేల 400 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం ప్రైమరీ పాఠశాలలో(తూర్పు వైపు) మోడల్ పోలింగ్ బూత్‌ను మహిళలు నిర్వహిస్తారన్నారు. అలాగే అంబేద్కర్ నగర్‌లోని దున్నా నాగారావు ప్రభుత్వ పాఠశాలలో(ఉత్తరం వైపు) పోలింగ్ బూత్‌ను యువత నిర్వహిస్తారన్నారు. అలాగే స్థానిక మినీ సివిల్ స్టేషన్ లోని పోలింగ్ బూత్(తూర్పు వైపు)ను వికలాంగులు నిర్వహిస్తారన్నారు. మూడు ఫ్లైయింగ్ తనిఖీ బృందాలు, అలాగే వీడియో నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్ సెక్రటరీగా జానీ మోసెస్

జానీ మోజెస్‌ను సత్కరిస్తున్న దవులూరి దొరబాబు

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపి క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర సెక్రటరీగా సామర్లకోట పట్టణానికి చెందిన మైలాభత్తుల జానీ మోజెస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దొరబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని దొరబాబును ఆయన కోరారు. ఈ సందర్భంగా జానీ మోసెస్‌ను దొరబాబు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

లింకు దస్తావేజు వడిపోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, ఉండూరు గ్రామం, రామారావుపేట, డోర్ నెం.4-105కు చెందిన యాండ్రపు జోగారావు (లేటు) గారి భార్య యాండ్రపు అప్పలరాజు వల్లి పద్మ కు చెందిన మండలంలోని ఉండూరు గ్రామంలో సర్వే నెం.118/1, వార్డు నెం.4లో ప్లాటు నెం.7 లో 97 చ.గ.లు కు చెందిన ఖాళీ స్థలంకు చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 776/1988 ది. 29.02.2024 నాడు సామర్లకోట లో జిరాక్సు తీయించుకొనుటకు తెచ్చుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయవలసిన కోరుతున్నాను.

యాండ్రపు అప్పలరాజు వల్లి పద్మ వైం.జోగారావు (లేటు), డోర్ నెం. 4- 105.ఉండూరు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా సెల్ : 9640 417711.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(A Government undertaking sponsored by Union Bank of India)
డో.నెం. 6-418, అరవింద్ నగర్, మోరంపూడి, రాజమండ్రి రూరల్, తూ.గో.జిల్లా

మోరంపూడి శాఖ - బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా శాఖలో తీసుకున్న బుణములు ఎన్ని విధములుగా మీకు సమాచారం పంపినను తిరిగి తెలిపినను మీరు బాకీలు చెల్లించియుండలేదు. ఋణం చెల్లించవలసిన కాలం గడిచినందున ప్రధాన కార్యాలయం వారి ఉత్తర్వుల మేరకు సదరు ఋణాల నగలను ది. 27-03-2024 బుధవారం మ. గం. 3.00లకు ఈ మోరంపూడి శాఖ ఆవరణలో బహిరంగ వేలం వేసి వాటి ద్వారా వచ్చిన బాకీలను జమ కట్టుకొనుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాల్గొనదలచినవారు ది. 27-03-2024 మ. గం. 1.00 లోపు రూ. 5,000/- అడ్వాన్సుగా చెల్లించవలెను. ఎట్టి కారణము చేతనైనను వేలం రద్దు చేయబడు గాని, వాయిదా వేయుట గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. వేలం వేసిన ... ఋణగ్రహీతలకు చెల్లించబడును. ...

మోరంపూడి శాఖ, తూర్పుగోదావరి జిల్లా, వేలం తేదీ: 27-03-2024 సమయం గం. 3.00లకు

క్ర.సం.	అప్పు ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	నికర తూకం (గ్రా.)
1.	71803010050516	పద్దే రాజేష్, R/o. మోరంపూడి	9.0
2.	71803010051542	పద్దే రాజేష్, R/o. మోరంపూడి	7.0
3.	71803010061424	నగుమల్లి శివప్రియ, R/o. మోరంపూడి	3.0
4.	71803010061433	శృంగవరపు రవిష్, R/o. మోరంపూడి	3.6
5.	71803010061488	గెద్దం ప్రసాద్, R/o. పిడింగొయ్యి	1.8
6.	71803010066304	నగుమల్లి శివప్రియ, R/o. మోరంపూడి	12.0

మోరంపూడి
17-03-2024
బ్రాంచి మేనేజర్
చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, మోరంపూడి, సెల్: 9100903271